ఆంధ్రభూమి
వినోదాన్యాసంతర్వాణి
ఆదివారం, 23-1-1977

"సవరత్రి"

నిశ్చింతగా విధివిధిహించుకొంటున్న సూర్యభగవానుడికి సాంబయ్య సాగి మొక్కాడు. తరువాత భార్య అందించిన వెచ్చటి టీ త్రాగాడు. ఇంటూ ఆకారంలో నిలబడిన ఊడలను సవరించి, దారాలు పొడుగు పరిచాడు. చిలకాకువచ్చ రంగుదారాలు నిద్రగన్నేరునీడలో లేతచిగుళ్ళ ధారలా మెరుస్తున్నాయి. ఆ మెత్తటి, సన్నని దారాలను ఒక్కపారి చేతితో సవరించాడు. వాటికి గంజిపట్టించాలి. సాంబయ్య ఆప్రయత్నంలో ఉన్నాడు.

పాంబయ్య పెళ్ళాం గౌరమ్మ ఆయాసం మనిషి. అయినా మొగుడి పనిలో అన్ని విధాల సాయంగా ఉంటుంది. ఆయాసపడుతూనే. ఓపిక తెచ్చుకొంటూ చిలపలు మరాసుకు తోడుతుంది. ఎర్రదారం చుట్టుకొంటూ గిర గిర తిరుగుతున్న మరాసు మిరవపోగు వలయాలు తిరుగుతున్నట్లుంది.

సాంబయ్య, గౌరమ్మ తమ పనులలో లీనమై ఉండగా గంగయ్య వచ్చాడు. పల్లటిముఖం, ఎర్రటి మొద్దుపెదాలు, వినాయకుడిబొజ్జ. వునిపట్టిన కళ్ళు. జంబోరా కంఠం. ఇవి గంగయ్య లక్షణాలు.

"ఏం! సాంబన్నా; క్రిందటి వారం లెక్కలు సర్దుబాటుచేయలేదు. పోనీవది నేత చీరలైనా ఇవ్వలేదు. ఇలాఅయితే ఎలా?"-అన్నాడు వస్తూనే గంగయ్య కోపంగా, అధికారికంగా. సాంబయ్య దగ్గర డబ్బు లేదు కాని సమాధానం ఉంది. సౌమనస్యంగా మాట్లాడే దక్షత ఉంది.

"ఏదిబాబు; ఈ మధ్య జ్వరపడ్డాను. దానికితోడు ఇంటిదానికి ఆయాసం పట్టుకొంది. అందుకని లెక్కసర్దుబాటు కాలేదు. నేత వనే జరగలేదు రేపు నాలుగు చీరలు అందిత్తానైండి" సాంబయ్య సమాధాన పూర్వకంగానే జవాబుఇచ్చాడు.

"60 నంబరు చీరలు పదైనాకావాలి నాలుగు రోజుల్లో అందించాలి మరి నమ్మమంటావా?"-గంగయ్య అన్నాడు.

"నమ్మండిబాబు: ఈ రేత్రికి మూడు నేసేస్తాను. ఈ వర్షన లెక్కేసుకోండ మీరడిగిన 10 చీరలు నాలుగు రోజుల్లో కొతాయో అవవో-ఈ సాంబయ్య మాటమీద నిలబడతాడు"-సాంబయ్య గంగయ్యకు నమ్మకం కుదిరేటట్లు చెప్పాడు.

సాంబయ్య నమ్మకస్తుడని గంగయ్యకు తెలుసు అందుకే ఎవరికీ అప్పు కాని, అడ్వాన్సుకాని, యివ్వని పేకల సంబంధం. అందులో గంగయ్య ఎడుగు. సాంబయ్య పేక. డబ్బునాది.

సాంబయ్యమీది నమ్మకంలో గంగయ్య అప్పటికప్పుడు 20 రూపాయలు ఇచ్చాడు.

"ఇదిఉంచు చీరలు మాత్రం టయుముకి అందించు. తర్వాత బాకీలు జమా ఖర్చు చూసుకొందాం"-అని గంగయ్య వెళ్ళిపోయాడు.

పాటబాకీలు తీర్చలేదని గందర గోళంచేసి. అక్కడఉన్న నాలుగు చిలపలు పట్టుకుపోతాడేమోనని సాంబయ్య, గౌరమ్మ భయపడ్డాడు. కాని వానటవాటు [illegible] గంగయ్య వెళ్ళిపోవడంతో వాళ్ళిద్దరు 'అమ్మయ్య' అనుకొని నిటారినిలో బాళ్ళు [illegible]దూర్చారు.

తిండిలేక ఆ సరాగా మెర్కుస్తున్న చిలకాకు ఇచ్చుకంగు దారాలకు కుంచితో గంజిపట్టించాలి. రెండవ మనిషిఅంటే [illegible] ఆవని జరగదు. చిన్నాడు ఇలాంటి పనులలో పాయ పట్టుతుంటాడు కాని ఇవాళవాడు పట్టం పెళ్ళాంకుకొంటున్నాడు, పనే ఈపూటకు సాంబయ్య మనవడిని పిలిచి రూపాయో. అర్ధోచ్చి ఈపని పూర్తి చేయాలి అనుకొన్నాడు. గంగయ్య ఇచ్చిన 20 రూపాయలు రొంటిన దోపుకోబోతుండగా చిన్నాడు వచ్చాడు.

"ఇవాళ ఉద్యోగ ప్రయత్నంమీద పట్నం వెళ్తానని చెప్పాగా, డబ్బులు కావాలి"-చిన్నాడు తండ్రిని అడిగాడు సాంబయ్య మారుమాట్లాడకుండా గంగయ్య ఇచ్చిన రెండు వదులు ఇచ్చాడు. "వచ్చేటప్పుడేమో అమ్మకి మందుకొనుక్కురా".అని మాత్రం అన్నాడు సాంబయ్య. చిన్నాడు వెళ్లిపోయాడు. అతనుఎల్.ఐ.ఐ ప్యాసైనాడు. ఉద్యోగం రాలేదు. ఉద్యోగ ప్రయత్నం మీద 10 సార్లు పట్నం తిరిగాడు పేపరు ప్రకటనలుచూసి వంద రూపాయలు ఖర్చుపెట్టి దరఖాస్తులు పెట్టాడు. కాని వరమివ్వనీ రాతి నేలువులా అతనికి ఏ కంపెనీ ఉద్యోగం ఇవ్వలేదు. అందుకే కొడుకు చేస్తున్న ఉద్యోగ ప్రయత్నాన్ని అంటే సాంబయ్యకు నిర్లిప్తత ఏర్పడింది. అయినా వాడి ప్రయత్నాని అడిలోనే తుంచేయడం ఇష్టం లేక అడిగినప్పుడల్లా పదీ పాతికా యిస్తూనే ఉంటాడు.

నాంచారయ్య మనవన్ని పిలిచి సాంబయ్య ఎడుగురు గంజి పట్టించడ సాగాడు. పచ్చిదారాలు గంజికి బిడుసెక్కి, కుంచిరాపిడికి నిగారింపు దేరుతున్నాయి. గౌరమ్మ చిలపలు తోడడం పూర్తిచేసి వంటవని మొదలుపెట్టింది. సాంబయ్య పనులు పూర్తి అయేసరికి నిద్రగన్నేరు నీడలు తూర్పుకు పారాయి పేళ్ళాం, అతను కలిసి పచ్చిపులుసు వేసుకొని అన్నం తిన్నారు. నిద్ర గన్నేరు నీడలోనే సాంబయ్య విశ్రాంతికి ఉపక్రమించాడు. గౌరమ్మకు మాత్రం నిద్ర పట్టలేదు. ఆమెను అనారోగ్యం, ఆలోచనలు వేధిస్తున్నాయి.

తను కాపరానికివచ్చి 80 ఏళ్ళయింది. అప్పటికి దేశానికి ఇంకా స్వాతంత్ర్యం రాలేదు. ఆరాలగోపాలం స్వాతంత్ర్య ఉద్యమంలో ఉప్పెనలా విరుచుకుపడుతున్న రోజులవి. గాంధీగారి ఖాదీధారణ ఉద్యమం వాడవాడలా విస్తరించింది. విదేశీ వస్త్ర బహిష్కరణ నినాదం ఆచరణ రూపంలో విశ్వరూపం ధరించిన సమయం అది. మారాజులూ, తరాజులూ అందరూ ఖద్దరు నేతఖట్టలు కడుతున్నారు. అప్పట్లో తనకు మొగుడికి చేతినిండా నేతపని. కాలం గడిచింది. ఇద్దరాడపిల్లలు పుట్టారు. వాళ్ళు ఇప్పుడు కావరాలు చేసుకుంటున్నారు. తరువాత చిన్నాడు పుట్టాడు.

(మిగతా 5వ పేజీలో)

—రంగ

చేసుమెసినన కంచె

రోడ్డు మీద జనం గుమిగూడి ఉన్నారు. 'కొట్టండి చూస్తారేమిటి?' అంటూ జనంలోంచి మాటలు వినిపిస్తున్నాయి. అక్కడేకో దొంగతనమో, హత్యో జరిగిందనుకొని, రోడ్డుమీద పోతున్నవాళ్ళు ఆగి జనంలో జేరి. వింతను చూడసాగారు. దూరాన్నుంచి వస్తున్నవాళ్ళు ఆ గుంపును చూడగానే అదేమిటోనని వడివడిగా నడుస్తూ ఆ గుంపులో కలుస్తున్నారు. ఆ గుంపు అంతకంతకు పెరుగుతోంది.

"ఏమి జరిగింది? ఏమి జరిగింది?" అనే ప్రశ్నలు- "ఏమోనండీ...మాకూ తెలియడం లేదు. ఇప్పుడే వచ్చాం" అంటున్న సమాధానాలూ ఆ గుంపులో తరుచుగా వినిపిస్తున్నాయి.

ఆ గుంపు అంతా ఒక కారు గరాజు ముందు ఉంది. గరాజ్‌లో కారు లేదు. కాని తలుపు దగ్గర ఒక ఇరవైయ్యేళ్ల యువతి తలవంచుకొని ముఖం కనిపించకుండా మేరిమునుగు ముందుకు లాక్కుని నిలబడి ఉంది. ఆమెకి కొంచెం ముందుగా ఒక పాతికేళ్ళ యువకుడు నిలబడ్డాడు. ఆ ఇద్దరూ కూడా చూడడానికి మర్యాదస్తుల కుటుంబానికి చెందినవాడు లాగానే ఉన్నారు.

ఆ యువకుడినే అక్కడజేరిన జనం రకరకాల ప్రశ్నలు వేస్తున్నారు. అతడు సిగ్గుతో తలవంచుకుని ఏవో సమాధానాలు చెప్తున్నాడు. అవి సరిగ్గా వినిపించకపోతుండేసరికి జనం కొంగల్లాగా మెడలు ముందుకిసాచి, వినడానికి ప్రయత్నించసాగారు.

"ఏదీ బాబూ... నీ ముఖంచూడనీ" అంటూ జనంలోని ఒక పెద్దమనిషి, ఆయువకుని జుట్టు చేత్తో పట్టుకొని వెనక్కివంచి తలపైకెత్తాడు.

ఆ యువకుడు అవమానంతో కళ్ళు మూసుకొన్నాడు.

"ఒరేయ్! వీనిమా హీరో లెక్కన ఉన్నాడు." అన్నాడొక పరిశీలకుడు జనంలోంచి.

"అవునురా..రాజేష్‌ఖన్నా" అన్నాడు ఇంకోడు.

జనం పగలబడి నవ్వారు.

ఆయువకుని ముఖం అవమానంతో ముడుచుకొని, ఆవేశంతో ఎర్రబారింది.

"అసలు ఏం జరిగిందండీ... ఎవరు వాడు?"—జనంలోంచి కంఠాలు తరుచుగా వినిపించసాగాయి. ప్రశ్నలు వేసే వాళ్ళేకాని సమాధానాలు వినిపించడం లేదు.

"తప్పుకోండహ... వాయుగారు వస్తుంటారు." అంటూ మాటలు వినిపించాయి.

జనం దృష్టి ఆయువకుని మీదినుంచి ఆ మాటలు వస్తున్నదెసగా సారింది.

నాయుడుగారు గుంపుని సమీపించారు.

ఆప్రయత్నంగానే జనం ఆయనకి దారి ఇచ్చారు.

నాయుడుగారు సునాయాసంగా రంగస్థలం జేరుకున్నారు. నాయుడుగారు ఆ బస్తీలో పేరుమోసిన నాయకుడు. ట్రేడ్ యూనియన్ నాయకుడుగా ప్రజాజీవితం ప్రారంభించి మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రజాసేవచేసి, చైర్మన్‌గా మరింత సేవచేద్దామని అనుకున్నారు. కాని అవకాశం రాలేదు. అంతటితో నిరాశచెందక, ద్విగుణీకృతోత్సాహంతో "వెధవది...చైర్మన్ అయితే ఒక్క ఊరికే సేవచేసేది. యం.యల్.ఏ. అయితే, ఒక నియోజకవర్గానికే సేవచేయవచ్చు. దేవుడు మేలుచేస్తే, ప్రజలు కరుణిస్తే, మంత్రిగానో, ముఖ్యమంత్రిగానో రాష్ట్రానికి అంతటికీ సేవచేయవచ్చు. అని సంకల్పించుకుని, ఎల్లాగయితేనేం, ఓసారియమ్మెల్యే కూడా అయ్యాడు. అయితే ఆయన కర్మకొద్దో. ప్రజల దురదృష్టం కొద్దో రెండేళ్ళు తిరక్కుండానే శాసనసభ రద్దు అవడంతో ఆయన పద్దతి అంతా వ్యర్థమయింది. ఆ తర్వాత మళ్ళీయమ్మెల్యే అవ్వాలని ప్రయత్నించాడు. ఆ రెండేళ్ళు. మంత్రియై ఎల్లా సేవచేయాలా అని ఆలోచిస్తూ ఆ ప్రయత్నాల్లోనే తీరిక లేక గడుపుతూ. తనని ఎన్నుకొన్న ప్రజలవంక కన్నెత్తిచూసే అవకాశం కూడా చిక్కలేదు ఆయనకి. అంతగా తీరికలేకుండాఉన్న ఆయనకి విశ్రాంతి అవసరమని భావించారోఏమో. ఆయన్ని మళ్ళీ యమ్మెల్యేగా ఎన్నుకొని ఇబ్బంది పెట్టలేదు ప్రజలు. విశ్రాంతి అంటే విసుగుచెందే ఆయన తిరిగి. ట్రేడ్‌యూనియన్‌లను పట్టుకొని భూమి గుండ్రంగా ఉందనే సిద్ధాంతాన్ని నిరూపించారు. అనేక కార్మిక సంఘాలకు ఆయన అధ్యక్షుడు అదికాక అనేక సంస్థలలో ఆయనకి వాటాలున్నాయి. దానికితోడు పిత్రార్జిత పరంగా వచ్చిన ఆస్తి కూడా చాలా ఉంది. వీటన్నిటిలోనూ ఆయన డబ్బు పలుకుబడి ఉన్న వాడవడంతో, ఆ బస్తీలో మకుటంలేని మహారాజుగా చలామణీ అవుతున్నాడు. ఇదికాక వరదలు వచ్చినా, ఇళ్లు తగలబడ్డా, కరువులు వచ్చినా ఇంకేవి వచ్చినా సహాయ సంఘాలను స్థాపించి ధారాళంగా విరాళాలను ప్రోగుచేసేవాడు. ఈ విధమైన వ్యాపకాలతో ఆయన ఆ బస్తీలోని ప్రజలకు బాగా సన్నిహితుడు కావడంతో అనేకమంది ప్రజలు తమ కష్టసుఖాలను చెప్పుకొని తమతమ తగాదాలలో ఆయన మధ్యవర్తిత్వాన్ని

(మిగతా 5వ పేజీలో)

కె.ఆర్.కె.మోహన్

అజ్ఞాతకవి గురజాల గోపాలకృష్ణశాస్త్రి

—తిరునగరి

తెలంగాణంలో నిజాం నిరంకుశ పరిపాలన జరుగుచున్న రోజులవి. తెలుగువారు తమ సంస్కృతికి కాని పదువు సంధ్యలకు కాని నోచుకోని నివారిత పరిస్థితి అనాటిది. పేర్వాని-పైఠామా కుచ్చుటోపీ వేసుకుంటేనే అనాడు తెలుగువానికి అధికారుల ముందు నరపతి. ఉర్దూ-పార్సీ భాషాధ్యయనం తెలుగువానికి తప్పని సరియైన రోజులవి. ఆ విధంగా దాస్యంలో తెలంగాణంలోని కోటిమంది తెలుగులు తల్లడిల్లుతున్నా, అదే గడ్డమీద అనేకంగా ఆంధ్ర సాహితీమూర్తులు వెలసి ఎన్నో కావ్యాలువ్రాశారు.

అనాడు ముద్రణా యంత్రాలు లేకపోవడం, పత్రికలు వెలువడకపోవడం మూలంగా ఏళ్ళై ఏళ్ళు కిందటి కవులూ- వారి గ్రంథాలూ వెలుగులోకి రాలేదు కానీ వారు చేసిన సాహితీ వృషన అనల్పమైనదీ, విశిష్టమైనదీ అని చెప్పక తప్పదు. తెలంగాణంలో శోధించాలి కాని అనేకంగా తాళపత్ర గ్రంథాలూ అముద్రితమైన కావ్యాల వ్రాత ప్రతులూ లభిస్తాయని సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు సురవరం ప్రతాపరెడ్డిగారన్నట్టు జ్ఞాపకం. నల్లగొండ జిల్లాలో ఆ కాలంలో అనేకమంది కవులూ- పండితులూ వెలిశారు. చక్కని కావ్యాలు సంతరించారు. ఇప్పుడిప్పుడే పరిశోధకుల కృషి ఫలితంగా కొన్ని కావ్యాలు బయటికి వచ్చినవి. పాలెంకశాలాలోపన్యాసకులు శ్రీ రంగాచార్య ఈ జిల్లాలోని ప్రాచీన కావ్యాలను 'భారతి' ద్వారా సాహితీ లోకానికి పరిచయం చేశారు. ఆయన కృషిసీసందర్భంగా ప్రశంసింపక తప్పదు. ఇంకా అనేకులు అజ్ఞాతవాసంలోనే ఉండిపోయారు. కొందరైతే అస్తమించారు. అజ్ఞాతవాసంలో ఉండి అమూల్య కావ్యాలు రచించిన అరవైయైదేళ్లవయోవృద్ధులూ-విద్వత్కవులూ-గీర్వాణాంధ్ర భాషా విశారదులూ శ్రీ గురజాల గోపాల కృష్ణశాస్త్రి గారు. ఆయన కృతులేవీ ముద్రింపబడలేదు. రచనలు చేయడమేకాని వానిని వెలుగులోకి తెచ్చుకోవాలనే తలంపు కూడా లేని-రాని ఆధ్యాత్మిక చింతనాలోలుడాయన. ఆయన స్వగ్రామం నల్లగొండ జిల్లాలోని గురజాల. ఉద్యోగరీత్యా నేను అడ్డగూడూరుకు వచ్చి కొంత కాలమైంది. ఆయన బంధుత్వరీత్యా ఈ గ్రామానికి వచ్చినప్పుడు నేను కలుసుకున్నాను. ఆ సందర్భంగా ఆయన కవితా వ్యాసంగాన్ని గూర్చి కూలంకషంగా వివరించారు. ఆయన సాహిత్య జీవితాన్ని గూర్చి-కృతులను గూర్చి సంక్షేపంగా సాహితీ లోకానికి తెలుపడమే వ్యాస విషయం.

శాస్త్రిగారి బాల్యం అడ్డగూడూరు. చిత్తలూరు గ్రామాలలో గడచింది. అప్పట్లో సంస్కృతం క్వాచిత్కంగా, ఆంధ్రంఋణ్ణంగా నేర్చుకొని ఛందోపరిజ్ఞానం లేకుండానే పద్యాలల్లేవారట. వారి పదముడో యేట మేనమామగారితో కలసి సమీప గ్రామమైన సింగారంలోని దేశముఖ్ కీ॥శే॥ గాదెరామచంద్ర రావుగారిని దర్శించడానికి వెళ్ళి ఆయనపై పంచరత్నాలు చెప్పారట అదే ఆయన తొలిరచన. అభిజ్ఞాన. శాకుంతలము, మేఘసందేశము, ఉత్తర రామచరిత్రము, విశ్వగుణాదర్శము. వంటి సంస్కృత కావ్యాలనూ భారతము, భాగవతము, మనుచరిత్రము వను చరిత్రములవంటి ఆంధ్ర కావ్యాలనూ దాగుగా చదివి ఆకళించుకున్న దిట్ట ఆయన, తనకు సమకాలిక కవి. కొంచెం పెద్దవాడూమైన కీర్తిశేషులు రండారు వేంకటేశ్వరరావు కావ్యాలూ-ఆయన ప్రసంగాలూ శాస్త్రిని కవిత్వోద్యోగానికి ప్రేరేపించినవి. అప్పటికే 'పద్మిని', 'యోగానంద లక్ష్మీనరసింహ స్తోత్రము' వంటి గ్రంథాలను రచించి పండిత కవి అనిపించుకున్న రావు గారి కావ్యాలు నేటి సాహితీలోక

(మిగతా 5వ పేజీలో)

శ్రీమద్రామాయణ మధురస నిష్యందిని-14

పరమోత్కృష్ట శేముషి

రుద్రుడు మృత్యుంజయుడనియు, ఆదిత్యరూపమున రుద్రుని ఆయుధములవలన ప్రాణశక్తి గల్గుననియు, రుద్రరూపమున అదిత్యుని కిరణములు ప్రాణశక్తినిరక్షించుననియు, రుద్రుడు, ఆదిత్యుడు అభిన్నులనియు, రుద్రార్చన జనను, ఆదిత్యార్చన యైనను గాయత్రీ మంత్రమైనను, ప్రాణ రక్షణార్థమై భావించి, అనుసరించబడు ప్రక్రియయనియు స్పష్టమైనది.

గాయత్రీమంత్రముననున్న ప్రాణాది వాయుప్రస్తావన వలనను, రుద్రాధ్యాయమునందున్న వాయుప్రస్తావనవలనను, [సామాన్య ప్రాణులు వాయు సహాయమున మత్స్యమైన ఆహారమువలన జీవించుచున్నను] నియమితాహారులై, యోగాభ్యాసపరులై, మృత్యుంజయుడు గోరువారు వాయుభక్షులై, ప్రాణాయామాది నియమ పాలనవలన జీవితము శాశ్వతము నొనర్చుకొనిరను లోకోక్తుల వలనను, "వాయు వికారాత్మకంశరీరం" అను వేద వాక్యములవలనను ప్రాణమును శాశ్వతమొనర్చు కోరిక గల్గుటో "వాయు శక్తి" ప్రాధాన్యత [అవసరము] నిరాక్షేపముగా, నిరూపింపబడినది. ప్రాణధారణ శక్తులకు అవసరములను, సూర్యకిరణములద్వారా వచ్చు అపూర్వ అగోచర శక్తులను [ఇందు కొన్ని ప్రాణరక్షకములు-కొన్ని ప్రాణభక్షకములు] అవసరమే యగుట-అదునికవైజ్ఞానికులును ఆమోదింపనత్యము-అనుశీలించుకొంటిమి.

దేవీసూక్తమున- "అహంద్యౌరహ పృథ్వీ అవిశేష...అహమేవ వాత ఇవ ప్రవామ్యా = రభమాణా భువనాని విశ్వా... అహం జనాయ సమదం కృణోమి" యను వాక్యముల [నేనే వాయురూపమున జీవులనురక్షింతును.] [చిరంజీవులను జేతును]- పట్టునను

(మిగతా 4వ పేజీలో)

రామాయణ కాలంలో ఆంధ్రుల సాంఘిక జీవనం

ఆంధ్ర జాతి అతి ప్రాచీనమైనది. ఆంధ్రశబ్దంమొట్టమొదటిసారి ఐతరేయ బ్రాహ్మణంలో కనిపిస్తుంది. అందులో ఆంధ్రులు శబర, పుళిందాది జాతులతో కలసి ఉన్నట్లు చెప్పబడింది. ఈ ఆంధ్రశబ్దం జాతి వాచకం. దేశ వాచకమైన ఆంధ్రశబ్దం మొట్టమొదటి సారి ఒక ప్రాకృత పల్లవ శాసనంలో 'అంధపథ' అనే రూపంలో కనబడుతుంది. ఈ అంధపథ శబ్దానికి ఉత్తరాపథ, దక్షిణాపథ శబ్దాలవలె ఆంధ్రులుండేదిశ లేక దేశమని చెప్పాలి. ఈ శాసనం గుంటూరు జిల్లాలో దొరికింది. అమరావతి, ధాన్యకటక ప్రాంతం ఆంధ్రపథంలో ఉన్నట్లు దీని వల్ల తెలుస్తుంది.

ఆంధ్రదేశం యొక్క విస్తృతి అన్ని కాలాలలోను ఒకే విధంగా ఉండలేదు. ఐతరేయ బ్రాహ్మణ కాలంలో ఆంధ్రులు శబర, పుళిందులతో చేర్చబడ్డారు. ఈ రెండు జాతుల వారు వింధ్యపర్వతాలకు, తూర్పు కనుమలకు మధ్య నివసించేవారు కాబట్టి ఋగ్వేదంలోని ఆంధ్రులు ఆ ప్రాంతంలోనే నివసించి ఉండాలి. రామాయణంలో కిష్కింధకాండలో సీతాన్వేషణమునకై దక్షిణ దిక్కుగుతున్న వానరులను చూడవలసినవానిలో ఆంధ్రపుండ్రాది దేశములను సుగ్రీవుడు పేర్కొన్నాడు. మహాభారతంలో కూడా ఆంధ్రుల ప్రస్తావన ఉన్నది. రాజసూయయాగానికి పూర్వం సహదేవుడు దక్షిణ దిగ్విజయానికి బయలుదేరుతాడు. పాండ్య, ద్రవిడ, ఓడ్ర, కేరళలతోపాటు ఆంధ్రులను కూడా జయిస్తాడు.

క్రీ.పూ. నాల్గవ శతాబ్దిలో చంద్రగుప్త మౌర్యుని కాలంలో ఆంధ్రులకు 30 బలిష్ఠములైన కోటలున్నట్లు తెలుస్తున్నది. ఇవి ఏపీప్రాంతాలలో ఉండినవో చెప్పటానికి చారిత్రకాధారాలు లభించక పోయినా 30 నగరాలుగల రాజ్యం సువిశాలమైనదిగానే భావించాలి. అశోక చక్రవర్తి మరణానంతరం ఆంధ్రులు స్వతంత్రులై శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించుకొన్నారు. శాతవాహనుల రాజధాని అమరావతి. పైఠన్ రెండవ రాజధాని. తెలంగాణాలోని కొండాపురం, పణగిరి, గాజులబండ, మాస్కి, గోగి అనేచోట్ల శాతవాహనాంధ్రయుగంనాటి పట్టణాలు బయల్పడినాయి. వీరి ఏరివాలన నాల్గవ్వర శతాబ్దాలుసాగి క్రీ.శ. తృతీయ శతాబ్ది. ప్రారంభంలో కూలిపోయింది. శాతవాహనుల కాలంలో ఆంధ్రులు సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాహిత్య, కళారంగాలలో మహోన్నత స్థానం ఆక్రమించుకొన్నారు. నాటిభాష ప్రాకృతము. హలచక్రవర్తి కాలం ప్రాకృత భాషకు స్వర్ణయుగం. అతడు రచించిన గాథాసప్తశతి ఇందుకు తార్కాణం. ఆచార్య నాగార్జునుడు యీ కాలంలోనివాడే.

శాతవాహనుల అనంతరం ఆంధ్ర సామ్రాజ్యం ముక్కచెక్కలై పోయి అనేక భాగాలలో చీలిపోయింది. వీరిలో ఇక్ష్వాకులు, పల్లవులు, అనంద గోత్రీకులు, బృహత్ఫలాయనులు, కాలంకాయనులు, విష్ణుకుండినులు, కళింగ రాజులు ముఖ్యులై ఎవరికి వారే స్వతంత్ర రాజ్యాలను స్థాపించుకొని పరిపాలించడం మొదలుపెట్టారు.

ఇక్ష్వాకులు క్రీ.శ. 218-270 వరకు పాలించారు. వీరు వైదికమతానుయాయులే అయినప్పటికీ బౌద్ధాన్ని సమదృష్టితో ఆదరించారు. వీరి రాజ్యం పశ్చిమోత్తరమున ఉజ్జయిని వరకును, పశ్చిమాన ఆభీరము వరకును, దక్షిణాన వనవాసి వరకును విస్తరించి ఉండింది. ఆ రోజుల్లో నాగార్జునకొండ వేంగి, ధాన్యకటకము ప్రసిద్ధ విద్యాకేంద్రాలై దేశ, విదేశాలను ఆకర్షించినవి. ఇక్ష్వాకుల కాలంలో వ్యాపారం వృద్ధిపరచుకొని ప్రజలు సుఖంగా జీవించారు. ఆంధ్రుల సంస్కృతి విదేశాలకు ప్రసరించింది.

ఇక్ష్వాకుల అనంతరం మూడవ శతాబ్ది ఉత్తరార్ధమున కృష్ణానదికుత్తరమందున్న ఆంధ్రదేశాన్ని బృహత్ఫలాయనులు పాలించారు. వీరు వైదిక మతాన్ని పోషించారు. వేంగి వీరి రాజధాని. క్రీ.శ. మొదటి శతాబ్దంలో ప్రారంభమైన విదేశ వ్యాపారం వీరి కాలంలో బాగా వృద్ధి చెందినది. రోము, ఈజిప్టు దేశాలతో అవాడు విశేషంగా వ్యాపారం జరిగింది. వీరి కాలంలో భాష-ప్రాకృత, సంస్కృత మిశ్రమం.

పల్లవులు ఆంధ్రదేశాన్ని ఆక్రమించుకొన్న కాలంలో తీరాంధ్రం ఆనందగోత్రీకుల పరిపాలనలో ఉండేది. క్రీ.శ. 290లో ప్రారంభమైన వీరి రాజ్యం క్రీ.శ. 620 లో అంతమైపోయింది. బౌద్ధానికి క్షీణదశ ఇది. ఈ రాజులు కూడా తుజిష్టు. రోము మున్నగు దేశాలతో విశేషంగా వర్తక వ్యాపారం సల్పారు.

కృష్ణానదిఉత్తరభాగంలో క్రీ.శ.300లో జయదేవవర్మ కాలంకాయనుల రాజ్యం స్థాపించాడు. క్రీ.శ. 400 వరకు వీరి పరిపాలన సాగింది. వీరి రాజచిహ్నం నంది. వీరు వైదిక మతానుయాయులు, బౌద్ధ మత పోషకుడయిన దిఙ్నాగాచార్యులు వారి కాలంలోనివారే. కాలంకాయనుల కాలంలో ఆంధ్రదేశం నుండి సన్న నూలు బట్టలు, వజ్రములు, ధాన్యం, శిల్ప, చిత్ర కళా వస్తువులు విదేశాలకు ఎగుమతిఅయ్యేవి. వీరి భాష ప్రాకృతము. వేంగి వీరి రాజధాని.

క్రీ.శ. నాల్గవ శతాబ్ది ఉత్తరార్ధము నుండి ఏడవ శతాబ్ది పూర్వార్ధంవరకు విష్ణుకుండినులు ఆంధ్రదేశాన్ని అవిచ్ఛిన్నంగా పాలించారు. వీరి మొదటి రాజధాని ఇంద్రపాలపురం. ఇది నల్ల

(మిగతా 4వ పేజీలో)

జి. వెంకట రామారావు

'అవసరాలకు అనుగుణమైన' మూడు కొత్త పాలసీలు
మీ భవిష్యత్తును శోభాయమానంచేసేందుకు

ఎల్ ఐసి వారి 'మనీ బ్యాక్ పాలసీ'
● అవసరమైనప్పుడు సొమ్ము ● త్వరగా తిరిగి అందే వీలు ● జీవిత భీమా
పాలసీ కాలపరిమితి తీరేలోగానే, నిర్ణీత వ్యవధులలో సొమ్ము తిరిగి లభించే సదుపాయం ఉన్న అద్భుతమైన 12 ఏళ్ళ లేక 15 ఏళ్ళ పాలసీ.
ఉదాహరణ: 12 ఏళ్ళ పాలసీపై, భీమా చేసిన సొమ్ములో 20% 4 ఏళ్ళ తర్వాత మీరు అందుకుంటారు. మరో నాలుగేళ్ళ తర్వాత మరో 20%, మిగిలిన 60%, 12 ఏళ్ళు పూర్తికాగానే. ఒకవేళ 12 ఏళ్ళలోగా మరణంగాని సంభవిస్తే, భీమా చేసిన పూర్తి సొమ్ము, ముందే చెల్లించిన బోనస్ సొమ్ముతో ప్రమేయం లేకుండా, చెల్లింపబడుతుంది. మీకు సమయానికి సొమ్ము చేతికందించడంలో బాటు, పూర్తి భీమా రక్షణ సమకూర్చే సాటిలేని పాలసీ.

ఎల్ ఐసి వారి 'క్యాష్ అండ్ కవర్ పాలసీ'
● నిర్ణీత వ్యవధులలో సొమ్ము తిరిగి లభించే నదుపాయం ● విస్తరింపబడే జీవిత భీమా ● ప్రతి 5వ సంవత్సరంలో వాయిదాల సొమ్ము గ్యారంటీగా చెల్లింపబడుతుంది.
ఉదాహరణ: రూ..10,000కు తీసుకున్న 20 ఏళ్ళ పాలసీ మీద ఆతరువాతి రూ. 5000 4 సమమైన వాయిదాలలో-రూ. 1250/- చొప్పున ప్రతి 5 సంవత్సరాలకు లభిస్తుంది. 20 ఏళ్ళుకాగానే, మిగిలిన సొమ్ము మాత్రం మరణించిన వెనుక లభిస్తుంది. ఒకవేళ 20 ఏళ్ళు పూర్తయేలోగా మరణించడం సంభవిస్తే, రూ. 5000/- చెల్లింపబడని వాయిదాల సొమ్ముతోసహా, చెల్లింపబడుతుంది. 'మనుపెన్నడూలేని' లాభాలతో కూడిన కొరడనం చిండ్ పాలసీ

ఎల్ ఐసి వారి 'ప్రోగ్రెసివ్ ప్రొటెక్షన్ పాలసీ'
● ప్రతి కొన్నేళ్ళకు విలువ పెరుగుతూంటుంది.
ఉదాహరణ: రూ. 10,000కు 20 ఏళ్ళకు తీసుకున్న పాలసీ యొక్క భీమా రక్షణ 5 ఏళ్ళుకాగానే రూ. 15,000కు దానంతటదే మారుతుంది. (అదనంగా చెల్లింపవలసిన ప్రీమియం మామూలు రేట్లలోనే-అయితే వైద్య పరీక్ష అవసరేదు) 10 ఏళ్ళు పూర్తికాగానే మళ్ళీ భీమా సొమ్ము రూ. 20,000 అవుతుంది. పైకిరాబోతున్న యువకులకు అతి అనువైన పాలసీ.

సీనియర్ డివిజనల్ మేనేజర్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
కవర్ బ్లాక్, సెక్రటేరియట్ రోడ్, హైదరాబాద్ 500 004
అయ్యా,
ఈ క్రింద నేనొక్కటి, నాకు ఏ దాదరబందీ లేకుండా, ఆకర్షణీయమైన డొమ్మలతో కూడిన రెండు పుస్తకాన్ని ఒక దానిని పంపండి.
(మీకు కావలసినదానిపక్క ✓ గుర్తుపెట్టండి)
☐ 'మనీ బ్యాక్' పాలసీ ☐ క్యాష్ అండ్ కవర్ పాలసీ
☐ 'ప్రోగ్రెసివ్ ప్రొటెక్షన్ పాలసీ
పేరు _____
అడ్రసు _____

మారే కాలానికి... మారుతున్న అవసరాలకు
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

చేనుమేసిన కంచె

(శివ పేజీ తరువాయి)

ఆర్థించి ఆయనకి ప్రజాసేవ చేసే అవకాశం కల్పిస్తుండేవారు. పైగా ఆయన గొప్పదైపవర్తుడు. ఊళ్లోకి స్వాములవారు వస్తే ముందు పూర్ణకుంభంతో స్వాగతం పలికేది ఆయనే. మొదటిసారిగా హారతిపూజచేసేది ఆయనే. ధనుర్మాసం వచ్చిందంటే ప్రభాతఫేరీలకు నాయకత్వం వహించేదీ ఆయనే. అంతగా ప్రజలమధ్య మెలిగే నాయుడుగారు ప్రజాజీవితంలో ఒక భాగమైపోయారు.

నాయుడుగారు ఆ యువకుని నమీపించారు. "అసలు ఏం జరిగిందండీ!" అంటూ అక్కడివారిని ప్రశ్నించారు.

"ఎంత మోరమో చూశారా! వీడెవడో ఏరాయి బస్తీవాడు. ఆ పిల్లనెవతివో లేవదీసుకువచ్చి, ఈ గరాజ్‌లో సిగ్గుచేటు పనులన్నీ చేస్తున్నాడు. ఇల్లా అయితే ఇంక మన బస్తీకి పేరేమైనా ఉంటుందా!" అన్నాడు ఇందాక ఆ వ్యక్తిని జుట్టుపట్టుకుని తలఎత్తిన వాడు.

"అ(...ఎంత దారుణం! పట్టపగలే ఇంత విడ్డూరం! వీడెవడో గుండెలు తీసిన బంటులాగా ఉన్నాడు. ఇల్లా అయితే ఈ బస్తీలో ఏ అడకూతురైనా తిరగ గలదంటా!" అని ప్రక్కనున్న మరొకాయన విస్తుపోయాడు.

"ఛీ...ఛీ...ఛీ...ఏమి కలికాలం వచ్చివడిందిరా!" అని చీదరించుకున్నాడు నాయుడుగారి తుడిగుణం రాజు.

"అసలు, వీళ్లు ఈ గరాజ్‌లో ఉన్న సంగతి వీళ్లెట్లాతెలిసిందయ్యా మస్తానూ!" అని అడిగాడు నాయుడుగారు.

"నాది ఈ ప్రక్కడుకాణమే కాదండయ్యా. రావుగారు నిన్ననే ఇంట్లో అందరితో కలిసి కారుమీద ఊరు వెళ్ళిపోయారు. ఈ సాయంత్రానికొచ్చారు. అటువంటిది గరాజ్‌లో మాటలు వినిపిస్తుంటే ఏమిటా అని బయటకు వచ్చిచూస్తే, గరాజ్ తలుపులు లోపల వేసి ఉన్నాయి. అనుమానం వచ్చి, దుకాణంలో బల్లవేసుకుని వెంటిలేటర్ లోంచి చూస్తానికదా, ఇంక చెప్పేదేముంది! వీళ్ళిద్దరూ లోపల నోటితో చెప్పలేని స్థితిలో ఉన్నారు. పదవుగా బ్రతికే పెద్దమనుషులున్న ఈ బజార్లో ఇటువంటి పడుపుతత్కువ పనులు జరుగుతుంటే ఊర్కుంటానా, నలుగుర్నీ కేకేసి వాళ్ళముందే గరాజ్ తలుపులు తీయించాను." అంటూ ఉక్కబిగిన చెప్పుకుపోయాడు మస్తాన్, సాహస విక్రమార్కుడిలాగా.

"హుం..." అని బరువుగా విట్టూర్చాడు నాయుడుగారు.

"ఏంనాయినా? ఇటువంటి సిగ్గుమాలిన పనులు చేయడానికి వీకు మా బజారుతప్ప మరో బజారు దొరకలేదు? అసలు ఎవడు నువ్వు? ఎక్కడ్నించి వచ్చావు?" అని విగ్గడీసి అడిగారు నాయుడుగారు.

"అయ్యా...మాది పాలమూరండి. మేమిద్దరం ప్రేమించుకొన్నాం. పెళ్ళి చేసుకోవాలనుకొన్నాం. అందుకు మా పెద్దవాళ్ళు ఒప్పుకోక పోయేసరికి, నా స్నేహితుడైన రావుగారిసహాయంతో రిజిస్టరు వివాహం చేసుకోవాలనుకొన్నాం. అందుకే ఒక గంట క్రితం ఇక్కడికి వచ్చాం. అయితేమా కర్మ కొద్దీ రావుగారు ఊళ్ళో లేకపోయారు. సాయంత్రానికి వస్తారని తెలిసి మళ్ళీ ఎక్కడికి పోతామనీ, ఎవరేనా చూస్తే ప్రమాదమనీ, ఈ గరాజ్‌కి తాళం వేయకుండా ఉంటే, ఇందులో కూర్చున్నాం. ఆ తర్వాత సంగతి మీకు తెలిందే," అన్నాడు ఆ యువకుడు దీనంగా.

"అవన్నీ కట్టుకథలు పార్...ఇటువంటివాళ్ళని ఎంత మందిని చూడలేదు." అన్నాడు మస్తాన్.

"ప్రేమట...ప్రేమ!" దిక్కుమాలిన సినిమాలుచూసీ పాడు పుస్తకాలు చదివీ లోకం ఇల్లా పాడయిపోతోంది. ఇటువంటి వాళ్ళని క్షమించకూడదు." అన్నాడు రాజు.

"రావుగారు రేపటికికాని రారండి, ఒక గంట క్రితం నాకు ఫోన్ చేసి చెప్పారు. ఇల్లు కాస్త చూస్తూండమని చెప్పి ఇంకేవోపనులు చెప్పారు." అని చెప్పాడు రావుగారి ఇంటి పైభాగంలో అద్దెకున్నాయన.

"ఊ;" సరేకాని నాయనా నువ్వు చెప్పిన కథ అంతా నమ్మమంటావా?" అని అడిగాడు నాయుడుగారుతాంతంగా.

"నిజంసార్" నేను చెప్పేది నిజం సార్. అన్నాడు ఆ యువకుడు మరింత దీనంగా.

"నమ్మమంటావా అని వాడినడిగితే వాడేమి చెప్తాడుసార్, ఇటువంటి లుచ్చాలని బాగాతన్ని పోలీసులకి అప్పచెప్పాలి." అన్నాడు మస్తాన్.

"అవునుసార్" వాడి మొఖంచూస్తేనే తెలుస్తోంది వీడు వట్టి దగుల్బాజీఅని. ఆ దొంగలోళ్ళనిపట్టేచూపులుచూడండి మీకే తెలుస్తుంది." అని వంతపాడాడు రాజు. "ఈపనికుంటారేమిటి సార్... పెద్దవనిమనిషివి. మన్నించారని, తన్ని తగిలేయక. ఇల్లాంటివాళ్ళకి అప్పుడు కాని బుద్ధిరాదు" అంటూ జనంలోంచి సలహాలు వచ్చాయి.

"అవునుసార్...అల్లాగే చేయాలి. ఒకళ్ళిద్దరికి అల్లాగజేస్తే పోకిరీ వెధవలు భయపడి బుద్ధిగా ఉంటారు"అని ఆ సలహాకి అమోదం తెలిపాడు రాజు.

"ఆ మాట నిజం సార్"అని మద్దతు ప్రకటించాయి మస్తాన్.

"నాయనలారా ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా నేను, నడవలేను. ప్రజా వాక్కుకి తలఒగ్గి శ్రీరామచంద్రుడం తటివాడు సీతని పరిత్యజించాడు. ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్న నేను,ప్రజా ప్రతినిధినైన నేను. ప్రజలమాట కాదన గలనా, అల్లాగే కానిండి' అని తమ పర్యామనను జారీచేశారు నాయుడుగారు.

మడుపణంలో జనం ఆ యువకుని బలవంతంగా పట్టుకుని మ ఖా ని కి బొగ్గు మసిపూసి, దానిపైన మన్నపు బొట్టుపెట్టి, జుట్టురేసి, చొక్కాని చింపి ముందుకి నెట్టుకుంటూ ఊరేగింపుగా తీసుకుపోయారు. జనం యొక్క కోలాహలం ఆఊరేగింపుకి వాద్యబృందాన్ని సమకూర్చింది. ఈ దాడుణాన్ని ప్రతి పటిస్తూ ఆ యువతి చేసిన ఆక్రందన ఆ కోలాహలంలో ఎవరికీ వినివించ లేదు.

జనం కొంచెం పక్కమజిగాక, ఆ యువతిని ఏమి చేయాలి అనే సమస్య వచ్చింది.

"అమ్మో! ఏరాయి ఊరినుంచి వచ్చిన ఆడకూతురు.అశుం శుభం ఎరుగని అమాయకురాలిలాగా ఉంది. వాడి మాయమాటలకు మోసపోయి వచ్చి ఉంటుంది. ఇప్పటికిప్పుడు చీకటిపడుతుంది. ఈ రాత్రికి ఎవరి ఇంట్లోనైనా ఉంచి రేపు చీకటితోనే వాళ్ళ ఊరికి పంపించేద్దాం." అన్నాడు రాజు.

"ఎవరింట్లోనో దేనికి ధర్మప్రభువులు నాయుడుగారిఇంట్లోనేఉంచుదాం. వారు పుట్టిన ఏడాదికి స్వతంత్రం వచ్చింది. నేతపనివాళ్ళ పరిస్థితి మెరుగు అవుతుందని ఆశించారు. కాని అలా జరగలేదు. ప్రజలకు ఇంగ్లీషు బట్టలపై మోజు పెరిగింది. బదా కొద్దీ గొప్పా నేత బట్ట బర్చు అవుతూనే ఉంది కాని నేత పరిశ్రమకు నాటి ఆదరణలేదు. నేతపని వాడికి సరైన పోషణ, ప్రోత్సాహం లేవు.

మొగడికి వయస్సుమళ్ళింది. తనకు ఆరోగ్యం చెడింది. ఇంగ్లీషు చదివిన చిన్నాడికి ఉద్యోగంలేదు. ఇటు కుల వృత్తి అబ్బలేదు. ఆదాయం చాలడం లేదు. రోజులుగడవాలి. ఎలాగడుస్తుంది కాలం? ఎలా ఉంటుంది భవిష్యత్తు? గౌరమ్మ ఆలోచనలు మరాసుమీది పోరుగుదారంలా ఎప్పటికీ తెగడంలేదు.

విధి నిర్వహణ నిధి సూర్యుడు మధ్యందిన మార్తాండుడై పశ్చిమం వైపు పువంగాడు. సాంబయ్యలేచి, ముఖం కడుక్కొని మంచినీళ్ళు త్రాగి మగ్గం లనే ధ్యాస లేకుండా సాంబయ్య నేత నేస్తూనే ఉన్నాడు పట్టుదలగా.

"10 కావస్తోంది. చిన్నాడువచ్చాడా?" .గౌరమ్మ ప్రశ్నించింది. వాడు వస్తే ముందు బిళ్ళలు తెస్తాడని ఆమె ఆశ.

"పట్నం వెళ్ళాడా? అవ అవనీ తనపనీ చూసుకొని, ఏ ఇంగ్లీషుబొమ్మో చూసి నెమ్మదిగా వస్తార్లే! - మగ్గం గుంటలోనే కూర్చుని సాంబయ్య వెనుదిరిగి బదులు చెప్పాడు. ఆమె పరిహాస్యాడలేదు. ఆమె ఆయాసానికి వంతగా దరువు వేస్తున్నట్లు "నాడి" టకటక శబ్దంచేస్తోంది.

నాడి చలిస్తోంది. నిర్విరామంగా-
దీపం వెలుగుతోంది నిశ్చింతగా-

"నవరాత్రి"

అర్థిక కార్యక్రమం ప్రకటించింది. అందులో 9వఅంశం చేనేత పనివారికి అన్నివిధాలా సహకరించి వారిని ఆదుకోవడం. 20వ సూత్రం అప్రెంటిస్ షిప్ పథకం పటిష్టంగా అమలు జరిగే టట్లు చూడడం, ఇంత పరకు పరిశ్రమలలో అప్రెంటిస్ షిప్ శాలలు భర్తీ చేయకుండా నాటకం అడాడు. ఇక ఆ పప్పులు ఉడకవు. నాబోటి వాళ్ళకు ఎందరికో ఉద్యోగాలు వస్తాయి. మన కష్టాలు తీరుతాయి."- అని చిన్నాడు గుక్క తప్పుకోకుండా చెప్పాడు ఆనందంగా. సాంబయ్య ఉక్కిరిబిక్కిరి అయాడు. తన వృత్తికి ఆదరణ, పోషణ లభిస్తాయి. కొడుకు ఉద్యోగస్తుడవుతాడు. భార్య రోగం నయం చేయించుకోవచ్చును. తన పనితనానికి, తన మగ్గానికి కొత్త పెడగలు బిగ్గరకో వచ్చును. ఈ శుభవార్త విన్న ఆరాత్రి వారికి నవరాత్రి అయింది.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్తప్రయోగం,అంగము బిన్నదై అవసర కాలమందు అసంతృప్తి,శుక్లస్పష్టము. వపుంసకత్వము,హెర్నియా, చర్మవ్యాధులు,పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును.
వరిబీజము(బుర్ద),మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండా-రండి.
డా॥దేవర, నెం.551, మార్కెట్ గుడివద్ద,తెనాలి.
బ్రాంచ్: 9-పి,తిరుపతి స్ట్రీట్, మద్రాసు-17.

నవ్వుతున్నాను

నవ్వుతున్నాను...నేను నవ్వుతున్నాను
నన్నుచూసి నాలో నేనే కసిగా...గమ్మత్తుగా...

ఒళ్లంతా కళ్ళుచేసుకొని
కళ్లంతా కుప్ప పులుముకొని
ఎళ్ళంతా పిచ్చి సింపుకొని
కాళరాత్రి కరాళనృత్యం చేసేవేళ...

నాగరికత ముసుగుపేసుకొని...నవ
నాగరికత లొసుగు నింపుకొని
పువ్వులా పరకరించి
నవ్వుతూ నాలు మాటలాడి
పక్కనున్నవాడి పక్కలో వాడి బళ్ళెంలా
మానవాళి మరీ బరితెగించినవేళ...
గొంతుదాటిన పైకంలో...తన
వంట వచ్చిన పెళ్లిపైకంలో
లోకం తేలుతున్నవేళ...ఉల్కాలు తూలుతున్నవేళ...

కాళరాత్రికి కళ్ళెంగా...బరితెగించిన
మానవాళికి బళ్ళెంగా...
వ్యక్తిత్వానికి ఉరితాడుగా
పాడుపన్నుడి జీవనాడిగా...జన్మించి
నల్లకరెన్సీ నాగుపాములు
దాలా చూపే కంత్రీ త్రాసుల
రక్తం నిండిన విస్కీగ్లాసుల...ఆటకట్టించి
గ్లాసుగా...పైకెక్కాలుగా
నవ్వుతున్నాను కసిగా గమ్మత్తుగా !!

—బలివాడ రామకృష్ణారావు

గది లోనికి వచ్చారు. అది విశ్రాంతి తీసుకొంటున్నట్లుంది. పనిలేక దిగాలు పడినట్లు మచ్చుగాలికి సుతారంగా ఊగిసలాడుతుంది. సగం నేత పూర్తి అయిన చికాకువచ్చి దీర పుగ్గం మీద పడుచుకొనిఉంది. నేతపని పూర్తిచేయాలని సాంబయ్య మగ్గం దులిపాడు. మరలన్నీ సరి చూసుకున్నాడు. మగ్గం గుంట దులుపుకొని, కూర్చున్నాడు. పావుకోడు చెక్కల మీద కాళ్ళుసర్దుకొని, పడుగును సరి చేస్తూ పలకను ముందు వెనుకలకు సవరించాడు. పావుకోడు చెక్కలు క్రిందకూ, మీదకూ తొక్కిపడుగు చలనాన్ని క్రమం చేసుకొన్నాడు. పడుగూ పున్న బోసినప్పుల గాంధీగారి క్యాలండర్ చూసాడు. కుచ్చునటుబిటుగా ఆడింపసాగాడు. నాడి ఆటు నుండి యిటు. ఇటు నుండి ఆటు ఆడుతోంది. పావుకోళ్ళ చెక్కలు పైకి, క్రిందకు లేచిపడ్తున్నాయి. పడుగు-పేకల కలసి పోతున్నాయి. పేకను దగ్గరగా తోస్తూ బట్టకు రూపయిస్తోంది పలక. సాంబయ్య నిర్విరామంగా నేస్తూనే ఉన్నాడు. మధ్యలో ఒకసారి పెళ్ళాం యిచ్చిన పల్చటి టీ త్రాగాడు, మరొక సారి లేచి బయటకువెళ్ళి చుట్టకాల్చాడు.

విధి నిర్వహణ పూర్తిఅయిన సూర్యుడు విశ్రాంతకని పశ్చిమ దిక్కుంత అంతఃపురం చేరిపోయాడు. కాని సంబయ్యకు విశ్రాంతి. విరామం ధ్యాసలేదు. మూడు చీరలు 42 మూరలు ఏకధాటిన నేయగల సత్తా దీక్ష అతనివి గౌరమ్మ లెస్టర్ దీపం చెలిగించి, మగ్గానికి మధ్యగా ఇనుప తీగకు తగిలించింది. ఆ దీపపు తెల్లటి కాంతిలో చిలకాకువచ్చ 80 నంబరు దారాలు మరీ వింతగా మెరుస్తున్నాయి. నేసిన బట్టను దోనెకు చుట్టుతూ, నిర్విరామంగా పనిచేస్తున్నాడు సాంబయ్య. మధ్య మధ్య తెగిపోయిన దారపు పోగులను నోటి తడితో అతికి. తిరిగి నేస్తున్నాడు.

వంట పూర్తిచేసిన గౌరమ్మ ఆయాపంగానే నులకమంచం మీద పడుం వాల్చింది. ఖళ్ళు ఖళ్ళు దగ్గుతోంది. దీపకటిపడేకొద్దీ ఆమెకు ఆయాసం. దగ్గు ఎక్కువ అవుతాయి. ఆయాసపడుతున్న తోలుబొమ్మలా ఉన్న పెళ్ళాం వైపు జాలిగాచూసాడు సాంబయ్య.

కష్టాలన్నీ పేదవాళ్ళకే ఎందుకు వస్తాయి- అని ప్రశ్నించుకొంది సాంబయ్య గుండె.

కష్టాలు, అనారోగ్యాలు పేదవాళ్ళకే కాదు గొప్పవాళ్ళకే వస్తాయి. ఎటాచ్చీ బ్రాళ్ళకు డబ్బుఉంటుంది కనక కష్టాలు కనిపించవు. రోగాలు ముదరకుండా వైద్యం చేయించుకుంటాడు. అని అతని మనస్సు సమాధానం చెప్పింది. అవునసుకొంది సాంబయ్య అనుభవం.

మళ్ళిన వయస్సు. రోగిష్టి భార్యా. ఉద్యోగంరానిచిన్నాడు. పూర్తిగా తిండి పెట్టలేని వృత్తి.ఆ వృత్తి తప్ప మరొక పనిచేయలేని తననిస్సహాయత-ఈ ఆలోచనల సిమెగు మీద రేపు ఏమిటి రేపు ఎలా గడుస్తుంది అనే ప్రశ్నల చేత అల్లుకొంటోంది. రాత్రి భోజనం చేయా చింతల మనిషి సాంబయ్య పని చేస్తూనే ఉన్నాడు వేగంగా, దీక్షగా-

ఇంతలో పట్నం వెళ్ళిన చిన్నాడు వచ్చాడు. తల్లికి మందు బిళ్ళలు యిచ్చి మింగించాడు. తండ్రి దగ్గరకువచ్చాడు. చెమటపట్టిన అతని శరీరం లెస్టర్ దీపం కాంతిలో నూనె పూసిన రాతి ప్రతిమలా మెరుస్తోంది.

సాంబయ్య తన ధ్యాసలో తాను ఉన్నాడు. చిన్నాడిని చూసి, చూడనట్లే ఊరుకున్నాడు. చిన్నాడు మగ్గానికి అవతలి దొన్నె వైపు వచ్చి, తండ్రికి కనబడేటట్టు నిలబడ్డాడు. అయినా సాంబయ్య పలకరించలేదు. పట్నం పూరికే తిరిగి వచ్చిపుంటాడు చిన్నాడు అని భావం. అందుకా మెచలకుండా పనిచేసుకోసాగాడు. ఇంతలో పడుగులో పోగు తెగింది. పడుగు మీదకు వంగి దారంకొన అందుకొనాలని సాంబయ్య ప్రయత్నించాడు. కానికొన అందలేదు. మగ్గం గుంటలో నుంచి లేచి వచ్చే ప్రయత్నం చేస్తూండగా చిన్నాడు అక్కడకు వచ్చి, పడుగులో తెగిన దారం కొనలు అతికాడు.

"పట్నం ఊసు మామూలేగా! వెళ్ళి తిరిగి వచ్చావు? అంతేనా?"- అని అప్పుడడిగాడు సాంబయ్య.

"నాకు ఉద్యోగం వస్తుంది. చీకట్టం కూడా తీరుతుంది. మంచితనం పేరున వంచించేగంగయ్యలాంటి వ్యాపారులు, వంచనలో వ్యాపారం చేసే దళారీల ఆట కట్టింది. ప్రభుత్వం 20 అంశాల

ఉత్తేజకరమైన జంట సదుపాయం సమకూరుస్తోంది

సింగర్

కేవలం రూ.50 చెల్లించి

మెరిట్* సూయింగ్ మెషీన్‌ను ఇంటికి తీసుకు వెళ్ళండి. మిగిలిన సొమ్ము మరో నాలుగు నెలల్లో చెల్లించండి—వడ్డీ మీదు లేకుండానే

ఉచితం

అందమైన Deson డిసన్ ఎలక్ట్రిక్ జ్యూస్ పెట్టె— రూ. 45/- విలువ గలది. మెరిట్* సూయింగ్ మెషీన్ నగదు సొమ్ము చెల్లించి కొన్నప్పుడు!

మరింక అలస్యం చేయకండి.
మీకు దగ్గరలోని సింగర్ షాపునిగానీ,
లేక అధికృత డీలర్‌నిగానీ సంప్రదించండి.

సింగర్ నుండి మెరిట్ సూయింగ్ మెషీన్

* సింగర్ కంపెనివారి ట్రేడ్‌మార్క్.

CHAITRA-SM-194 Tel.

సింగర్ షాపులు: ఏలూరురోడ్, విజయవాడ, మెయిన్‌రోడ్, విశాఖపట్నం, 4/201 సి మెయిన్‌రోడ్, రాజమండ్రి

అమోదిత సింగర్ డీలర్లు: జి.ఎమ్. పరూపి అండ్‌సన్స్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్: సి.ఎమ్. శర్మ అండ్ కంపెని, 5-8-392, ఆబిడ్‌రోడ్, హైదరాబాద్; బాలాజి కమర్షియల్ కార్పొరేషన్, చిక్కడపల్లి, హైదరాబాద్; కన్సూమర్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ 3-4-587, ప్రేమ్‌మంజిల్, నారాయణగూడ, హైదరాబాద్, వెంకటరాయ్ ఎంటర్ ప్రైజస్, నల్లకుంట పోస్టాఫీసువద్ద, హైదరాబాద్, డి. సోమురావు అండ్ కంపెని, 50 ఎమ్. జి. రోడ్, సికిందరాబాద్. శ్రీ ధనలక్ష్మి ఎంటర్ ప్రైజస్, చంద్రలోక్ కాంప్లెక్స్ 111, ఎమ్.జి. రోడ్, సికిందరాబాద్. అబ్దుర్‌రహమాన్ అండ్ సన్స్, ఎస్.వి.ఎస్. రోడ్, వరంగల్. శ్రీ తిరుమల ఎలక్ట్రానిక్స్, న్యూ బస్‌స్టాండ్ ఎదుట, మహబూబ్‌నగర్. గైబి ఏజన్సీస్, దేవిరోడ్, నిజామాబాద్. మోహన్ ఎంటర్ ప్రైజస్, న్యూ బిల్డింగ్స్ మోహన్‌టాకీస్ వీధిలో, నిజామాబాద్. రామానుజ ఎంటర్ ప్రైజస్, పాత్కురోడ్, విజయవాడ. మెరిట్ ఎంటర్ ప్రైజస్ అరండల్ పేట, గుంటూరు, కేదారిశెట్టి లాపరాజుసన్స్, మెయిన్‌రోడ్, కాకినాడ, లక్ష్మి ఏజన్సీస్, శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్, తాడేపల్లి గూడెం, లావణ్య, వినిహాల్‌రోడ్, అమలాపురం. కారల్ ఎంట్రిక్ కంపెని, ఎజన్సీస్, జగదాంబ బిల్డింగ్, సూర్యబాగ్, విశాఖపట్నం మద్దుల బుచ్చి వెంకటరావు 11-6-30 స్టేషన్‌రోడ్, అనకాపల్లి. ఏ. కె. ఏజన్సీస్, ట్రంక్‌రోడ్, శ్రీకాకుళం. ఎస్. శ్యామరావు, బజ్జారిరోడ్, అనంతపూర్, వాసవిజనరల్ స్ట్రేడర్స్, తిమ్మంచర్ల పోస్టు, గుంతకల్, వాణి ఎంట్రిక్‌ల్స్ అండ్ ఎంటర్ ప్రైజస్, 10/136, మండిబజార్, గుంతకల్, శాంతి ఎంటర్ ప్రైజస్, 20/178-ఎ, సాల్ట్ ఫెట్టిరోడ్, కడప, ప్రెస్టైజ్ ఇంజనీరింగ్ ఎంటర్ ప్రైజస్, 25, శ్రీనివాస క్లాత్ మార్కెట్, కర్నూల్, కస్తూరి ఎంటర్ ప్రైజస్, అరవిందనగర్, ట్రంక్‌రోడ్, నెల్లూరు, రాయల్ ట్రేడర్స్, మున్సిపల్ షాపులు, మెయిన్‌రోడ్, ఆదోని. శ్రీవెంకటేశ్వర ఆటోమొబైల్స్, పొన్నియమ్మన్‌కోయల్ వీధి, చిత్తూరు. శ్రీ వెంకటేశ్వర ఆటో మొబైల్స్, 265/1, ప్రకాశంరోడ్, తిరుపతి. ప్రసాద్ ట్రేడింగ్ కార్పొరేషన్ 1-8/26ఎ స్టేషన్‌రోడ్, ఖమ్మం.

అజ్ఞాతకవి గురజాల గోపాలకృష్ణశాస్త్రి

(శివ పేజీ తరువాయి)

వికి తెలియకపోవడానికి కారణం అవి అముద్రితాలుగా ఉండడమే. ఇవి నేటికీ సింగారంలో స్వర్గీయ రామచంద్రరావు సంతతివాళ్ళు భద్రపరచినట్లు తెలుస్తున్నది. కావ్య పద్యాలు - గేయాలు - వ్యాసాలు-నాటకాలు వ్రాసి ఏలై యేళ్ళ కిందనే అనేక ప్రక్రియలతో పరిపరయం కలిగించుకున్నారు. ఆయన పద్యకవిత లలిత పదజాలంతో, సీతిదాయకంగా ఉంటుంది. అనేక కవితా ఖండికలలో ఆయన భక్తిభావం ప్రముఖమవుతుంది.

"నిత్యకల్యాణ హానియో విశ్వసంబు
కలిగినప్పుడు నన్ను పూజలనుతనువు
దేసు మీ యిష్ట మీదేద్దు నిదిమదీయ
ప్రకటమవిన దివ్యమూర్తికి నతు
లొనర్తు"

"నిఖిల తేజస్వరూపమైనిగమములకు
ఆదిమై పెద్దనేమూర్తి నట్టిమూర్తి
ధారణము చేయుదుము బుద్ధి దర్శ
ములను
ఎడతెగక సర్వవృత్తి ప్రేరేచు
కొరకు"

పై పద్యాలలో ఆయన విశ్వల కవితా తెలివి తేటలుకల్గి తిరుగనేర్చిరికాని మూరుల లోదింపబూనరైరి
ఇల జాతిభేదంబు ఎలుక నేర్చిరికాని కారణం బిదుమంత కానరైరి
స్వార్థులై ధనముల నర్థిగూర్చిరిగాని పూన్చి దీనుల ప్రోవబూనరైరి
కావుననె రత్నగర్భ యీ సతికివచ్చి విపాముఖంబుల కల్లో ల పడుచు నుండె
కఠిన సర్పముఖాగ్ర లేకంబులకరణి చాలు స్వార్థము పండిత సత్యులార"
"జాతి నిర్జ్ఞ యమ ఏ స హ జ మౌనందుమా
అవయవ భేదంబు నరయలోపు దేశ భేదంబుచే తెల్లమౌనందుమా
ఏదేశమునగేన లీక్రమంబు
గుణగణోద్ధతిచేత కొ ప రా రె నందుమా
గుణహీనులంతట గూడియుండ్రి వృత్తిచే విభజన హత్తిలైనందుమా
వృత్తులన్నిటిలోన చెలయుచుండె గాన నిష్పాక్షికపు వృత్తిగాంధిలేని నరులచెల్ల సహోదర న్యాయమెసగ కూడియుండుట తగునంచు కోర్కెమీద విన్నవము చే యు చు ం టి నో యన్నలారా"

అయన 'విన్నవము' శీర్షికతో రచించిన పద్యాలలో పద్యాకు పై రెండు ఉదహరించాను. అయన ఏనాడో "కవిత్వం జాతిని ప్రబోధించాలి"అని తెలుసుకొని ఉదుకారక్తిగా సాహితీ సేవచేశారు.

కొద్దికాలం క్రిందనే అడ్డగూడూరు లోని డాక్టరు సుంకన్న కోరికపై ఆయన "ఎఱుకల చరిత్రము"అనే లఘుకావ్యాన్ని రచించారు. అవంశాన జనించి పూర్వచరిత్రులైన తిన్నడు, ఏకలవ్యుడు, ధర్మవ్యాధుడు మొదలైన పురాణపురుషులనుగూర్చి ఆయన వివరించిన వృత్తాంతం అసక్తిదాయకంగా ఉంది. ఆ కావ్యం కూడా కొద్దికాలం లోనే ముద్రింపబడనున్నట్టు ఆయన చెప్పారు. శాస్త్రిగారి కృతులు (1) వివిధ ఖండకృతులు (2) కాదంబరి (నాటకం) (3) మహాభ్యుదయము (నాటకం) (4) ఎఱుకల చరిత్రము (కావ్యం) ముద్రింపబడినవారు ఆయన సాహిత్యంపై సమగ్రమైన సమీక్ష జరుపడానికి వీలుంటుంది. ముద్రించే కార్యభారాన్ని స్వీకరించిన ఆయన సాహిత్యాభిమానులు ఏకదీక్షతో ఆయన కృతులను వెలుగులోకి తెస్తారని విశ్వసిస్తున్నాను.

"మకవితా యద్యన్తి రాజ్యేనకిమ్" అన్నాడు భర్తృహరి. ఈ కవితా సామ్రాజ్యంలో చాలాకాలంనుంచి అజ్ఞాతంగా విహరిస్తున్న రసలోలుడు శాస్త్రి కవి జీవితాన్ని అక్షరంగా చిత్రించిన మహాకవి జాషువా పద్యంతో ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

"కమనీయ కనక కంకణ రుణం
రుణలచే
గణన కెక్కినది నీ యెడమ కాలు
పదువల్గు లోకాల పరమ రహస్య
మల్
వెదకితెచ్చినది నీ విశ్వదృష్టి
సకల మానవ మా న సి క ల
సామ్రాజ్యంబు
సలుప జాలినది నీ సత్యవాణి
భస్మరాసులలోన స్వర్గసహస్రములు
సృష్టింపగలది నీ చేతికలము
కాలపురువుని నాశనబుద్ధహతికి
చెదరిపోనిది నీ సుప్రసిద్ధజన్య
కుడుచుచుమిగిల్గి కడు దరిద్రుడవునీవు
కుడుచుచుబుకు లేక భాగ్యవంతుడవు
నీవు"

హృదయం తొంగిచూస్తుంది. శాస్త్రిగారు రచించిన 'మహాభ్యుదయము' నాటకం ముద్రితమైతే అర్ధశతాబ్దికిందటి తెలంగాణా సాంఘిక పరిస్థితులు తెల్లమౌతాయి. ఆయన బాణభట్టు 'కాదంబరి'ని పరమరమణీయమైన నాటకంగా సంతరించారు. రచన సరళగ్రాంథికంతో సాగింది. ఆ నాటకంలో ప్రతిపాత్రనూ ఆయన రసోచితంగా నడిపించారు. నాటకంలోకి ప్రవేశించడానికి పాఠకునిలో ఉత్సుకత జనించే విధంగా 'భూమిక'ను సంతరించారు. త్వరలో ఆ గ్రంథం ఆయన అభిమానించేత ముద్రింపబడనున్నది. అనేక కవితా ఖండికలకు ఆయన పేరైనా పెట్టలేదంటే తన అశ్రద్ధ-అనాసక్తత మనం మన్నించవలసిన దోషాలని నవ్వుతూ అంటారాయన

"మలినములేనిబుద్ధి యనుమానము
లేని హృదంతరంబు,ని
ర్మల పరితోష చిత్తమును మానవ
మింద్రియ నిగ్రహంబు,స
ద్విలసిత శౌర్యసంపదయు విశ్రుత
మౌజుజ వర్తనంబు,దా
పలత వహింపకుండుటయు పద్ధతిగాగ
నెఱుంగవేదెదన్"

ఇదీ ఆయన కవిత యిచ్చే సందేశం. ఇంకా:-

"సకల విద్యలనుదీ సంతరించుకొని
దేవుతొక్కడటంచు తెల్పుతైరె
చింతల మనిషి సాంబయ్య పని చేస్తూనే ఉన్నాడు వేగంగా, దీక్షగా-

ఇంతలో పట్నం వెళ్ళిన చిన్నాడు వచ్చాడు. తల్లికి మందు బిళ్ళలు యిచ్చి మింగించాడు. తండ్రి దగ్గరకువచ్చాడు. చెమటపట్టిన అతని శరీరం లెస్టర్ దీపం కాంతిలో నూనె పూసిన రాతి ప్రతిమలా మెరుస్తోంది.

సాంబయ్య తన ధ్యాసలో తాను ఉన్నాడు. చిన్నాడిని చూసి, చూడనట్లే ఊరుకున్నాడు. చిన్నాడు మగ్గానికి అవతలి దొన్నె వైపు వచ్చి, తండ్రికి కనబడేటట్టు నిలబడ్డాడు. అయినా సాంబయ్య పలకరించలేదు. పట్నం పూరికే తిరిగి వచ్చిపుంటాడు చిన్నాడు అని భావం. అందుకా మెచలకుండా పనిచేసుకోసాగాడు. ఇంతలో పడుగులో పోగు తెగింది. పడుగు మీదకు వంగి దారంకొన అందుకొనాలని సాంబయ్య ప్రయత్నించాడు. కానికొన అందలేదు. మగ్గం గుంటలో నుంచి లేచి వచ్చే ప్రయత్నం చేస్తూండగా చిన్నాడు అక్కడకు వచ్చి, పడుగులో తెగిన దారం కొనలు అతికాడు.

"పట్నం ఊసు మామూలేగా! వెళ్ళి తిరిగి వచ్చావు? అంతేనా?"- అని అప్పుడడిగాడు సాంబయ్య.

"నాకు ఉద్యోగం వస్తుంది. చీకట్టం కూడా తీరుతుంది. మంచితనం పేరున వంచించేగంగయ్యలాంటి వ్యాపారులు, వంచనలో వ్యాపారం చేసే దళారీల ఆట కట్టింది. ప్రభుత్వం 20 అంశాల

ప్రక్షాళనం

జనం
కళ్ళలో
ఉషః కాంతి
వెలగాలని—
రోజురోజుకో
వింతశోభ
సంతరించుకోవాలని—
కొనసాగిస్తున్నా
ప్రగతి పైర్లకు
నీరందించే యాత్రాం!
కంటిపునిని
కడిగేనే గీతం !!
హృదయాల్లో
నింపుతున్న
నవనీతం !!!

—వి. రఘునందన్


అమూల్ మిల్క్ ఫుడ్‌లో మీపాపలకు అవసరమయ్యే 7 విటమిన్లు ఉన్నాయి.
ఇందులో దృఢమైన దేహాభివృద్ధికి కావలసిన ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్స్ మరియు సంతుష్టికరమైన ఖనిజములుగూడా ఉన్నవి.
ఉచితం
సహాయపడగల సమాచార ముగల అమూల్ బేబి బుక్ కోసం 50పై స్టాంపులు జతపరచి వీరికి వ్రాయండి: పోస్టుబ్యాగ్ 10124, బొంబాయి-400 001. ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, తమిళ, తెలుగు, మళయాళం, బెంగాలీలలో దొరకును.
Amul
MILK FOOD FOR BABIES
విటమిన్ బి12
విటమిన్ బి6
నియాసినమైడ్
విటమిన్ ఏ
విటమిన్ బి2
విటమిన్ డి
RADEUS/GCH/AM.8
అమ్మకంచేయించు వారు: గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లి., ఆనంద్.